# దాగుడు మూతలు

ఇప్పటి సూపర్ పిల్లలకి తెలియదు అంటే ఆశ్చర్యం లేదు కానీ పాతకాలం రోజుల్లో పిల్లల్లో దాగుడు మూతలు ఆట తెలియని వాడు ఉన్నాడంటే అది ఒక చోద్యం. సరే అసలు ఈ దాగుడు మూతలు ఆట, దాని కథా కమామీషు ఏమిటో ఇప్పుడు చూద్దాం

ముందుగా పంటలు వేస్కుని ఒకణ్ణి దొంగగా ఎన్నుకుంటారు. అలా ఎన్నికయిన దొంగ కళ్ళు మూయడానికి గుంపులో ఉన్న పిల్లల్లో ఒకరిని ఎన్నుకుంటారు.అలా దొంగకి కళ్ళుమూసే బాధ్యత మీద పడ్డ వాళ్ళు , దొంగ కళ్ళు మూసి మిగిలిన పిల్లలనందరినీ దొంగ ఎదురుగ్గా నిలబెట్టి "వీరీ వీరీ గుమ్మడిపండూ, వీరి పేరేమి?" అని ఒకడిని చూపించాలి. అప్పుడు అలా చూపించిన పిల్లవాడు వచ్చి దొంగ ముక్కు మీద గిల్లాలి. అలా గిల్లిన వాడి పేరు దొంగ కనక చెప్పలేకపోతే, ఆ ముక్కు గిల్లిన పిల్లవాడిని "వీరీ వీరీ పారిపో" అని అనాలి. అలా ఒకళ్ళ తరువాత ఒకళ్ళని దొంగ ముక్కు గిల్లిస్తూ ఉండాలి అన్న మాట.

ఎప్పుడయినా దొంగ ముక్కు గిల్లిన వాడిని గుర్తు పట్టగలిగితే, ఆ గుర్తుపట్టినవాడు దొంగ అవుతాడు అన్న మాట. ఆట మళ్ళీ మొదలు అవుతుంది.

ఒక వేళ ఎవరినీ చెప్పలేకపోతే, అందరు పారిపోయి దాక్కున్న తరువాత దొంగ కళ్ళు మూసిన పిల్లవాడు "పిల్లీ వచ్చె ఎలకా హూత్, ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్" అని గట్టిగా అరిచి దొంగ కళ్ళ మీద నుంచి చెయ్యి తీసెయ్యలి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కళ్ళు మూసిన పిల్ల వాడు మటుకు అక్కడే కూర్చుంటాడు.అప్పుడు అలా పారిపోయిన వాళ్ళని దొంగ వెతికి ముట్టుకోవాలి. అలా దొంగ వెతుకుతుంటే, మిగిలిన పిల్లలు దొంగ కళ్ళు మూసిన పిల్లవాడి దగ్గరికి వచ్చి అతన్ని ముట్టుకుంటారు అన్న మాట.

అలా ఆ పిల్లవాడిని ముట్టుకునేలోగా ఎవరినయినా దొంగ తాకితే వాళ్ళు దొంగ అవుతారు.

అలా మళ్ళీ మొదలు అవుతుంది ఈ దాగుడు మూతల ఆట. అదర్రా పిల్లలూ దాగుడు మూతల ఆట. ఎలా ఆడతారో తెలిసింది కదా.

Keywords: dAguDu mUtalu aaTa, dAguDu mootalu aaTa, chinna pillala aaTalu, Andhra dESa aaTa paaTa



PDF created with pdfFactory trial version www.pdffactory.com